సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 02, జనవరి 2024 పేజీలు - 8

# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన ధ్యేయం

### జిల్లాలో క్రైమ్ రేటు తగ్గించడానికి అన్ని రకాలుగా కృషి

### అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్ గుర్తింపు

### నల్లగొండ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చందనా దీప్తి



నల్లగొండ జిలా బ్యూరో

నల్లగొండ జిల్లా నూతన ఎస్పీగా చందనా దీప్తి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్పీగా పనిచేసిన అపూర్వరావు సిఐడి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌కి బదిలీ కాగా ఆమె స్థానంలో 2012 బ్యాచ్‌కు చెందిన చందనా దీప్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన ధ్యేయమని అన్నారు. జిల్లాలో క్రైమ్ రేటు తగ్గించడానికి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల మీద ఉక్కుపాదం మోపుతామన్నారు. నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధరిస్తామన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రధానమైన సర్కిల్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామన్నారు బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, యస్‌బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పీ సైదా, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, డి.పి.ఓ సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నోముల భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. తదనంతరం నాగార్జునసాగర్ అభివృద్ధి గురించి చర్చించుకోవడం జరిగింది.



# శివాలయంలో ఉత్సవ సేవ

### యాదాద్రిలో భక్తజన సందోహం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ, అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు. స్వామివారిధర్మ దర్శనానికి 3 గంటలు సమయం. ప్రత్యేక ప్రవేశ దర్శనం గంట సమయం ఆంగ్లనూతన సంవత్సరం సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ఏలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపిన ఆలయ ఈవో రామకృష్ణ రావు. శ్రీ స్వామి వారి ప్రధానాలయం, అనుబంధ ఆలయమైన శ్రీ పాత లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం, పాతగుట్ట దేవాలయముల నందు భక్తుల రద్దీకి అనుగుణంగా తగు ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు. భక్తులకు విక్రయిం చు శ్రీ స్వామి వారి ప్రసాదముల కౌంటర్లను ఉదయం గం.5.00లకు తెరచి నిరంతరంగా రాత్రి గం.10.00ల వరకు ప్రసాద కౌంటర్ల నందు శ్రీ స్వామి వారి ప్రసాదములు లడ్డూ, పులిహోర మరియు అభిషేకం లడ్డూలను నిరంతరాయంగా విక్రయించబడుచున్నవి. అదేవిధంగా 100 గ్రాముల లడ్డూలు, అభిషేకం లడ్డూలు కలిపి 50 నుండి 60 వేల సం.ల వరకు తయారు చేయించి స్టాకు నిలువ ఉంచుటతో పాటు అవసరం మేరకు పులిహోర ప్రసాదం తయారు చేయించి విక్ర యించబడును. స్వామివారి సన్నిధిలో కొండ పైన పాతగుట్ట దేవాలయముల పరిసర ప్రాంతములు, క్యూలైన్స్



ఎప్పటికప్పుడు పారిశుభ్రత పనులు నిర్వహి స్తు న్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టి.ఎస్.ఆర్.టి.సి. వారిచే కొండపైకి, కొం డక్రిందికి ప్రత్యేక ఉచితబస్సులను ఏర్పాటు చేయడమైనది. భక్తుల రద్దీ దృష్ట్యా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ వారిచే ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 76,78,268.

# ఇంచార్జి జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు

### నూతన, వినూత్న ఆలోచనలతో జిల్లా ప్రగతికి పాటు పడాలి

### ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నల్లగొండ జిల్లా బ్యూరో

నూతన సంవత్సర సందర్భంగా నూతన, వినూత్న ఆలోచనలతో జిల్లా అభివృద్ధి ప్రగతికి కృషి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. నూతన ఉత్సాహంతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నిలపాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం 2014 సందర్భంగా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల,రెవిన్యూ సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు, జిల్లా



ప్రజలు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా రెవెన్యూ, పలువురు జిల్లా అధికారులు కేక్ కట్ చేసి పూల బొకే లు, మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్‌డిఓ రవి, మిర్యాలగూడ ఆర్‌డిఓ చెన్నయ్య, జడ్‌పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, డిపిఆర్‌ఓ పి. శ్రీనివాస్, డిపిఓ విష్ణువర్ధన్, ఎస్ సి కార్పొరేషన్ ఈడిఎల్ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ, డిఆర్డీ కాలిందిని, గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు వెంకట్మేర్ రావు, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, టిఎన్‌జి ఓ సంఘం అధ్యక్షులు శ్రావణ్, ఎంపిడిఓలు, అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండ్‌లు, ఉద్యోగసంఘాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను, ముఖ్యమంత్రిని ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : సోమవారం గౌరవ తెలంగాణ గవర్నర్ తమిళిసై దంపతులను, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నూతన సంవత్సరము పురస్కరించుకుని దేవస్థాన పక్షాన వేద ఆశీర్వచనము అందజేసిన ఆలయ అర్చకులు వేద పండితులు, ధర్మకర్త బి.నరసింహమూర్తి, దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.భాస్కర్ శర్మ. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కూడా సన్మానించిన అర్చకులు.





# ఆలయానికి విరాళంగా 10,116 అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన ఆవాస గ్రామమైన కొత్తతండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ బానోతు శ్రీను నాయక్ వారి సతీమణి లలిత శ్రీ శ్రీ శివుడు సురేష్ ఆలయానికి నూతన సంవత్సర కానుకగా 10116 విరాళంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సాయి, బాలు, మహేష్, నరేష్, వెంకన్న, లచ్చు, వీరు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి ద్వారా రాణించాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : యువత ప్రభుత్వ ఉద్యోగం కొరకు ఎదురు చూడకుండా తమ అభిరుచుల మేరకు స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని నూతనకల్ ఎంపీటీసీ2 పన్నాల రమా మల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో చిప్పలపల్లి ప్రణిత ఏర్పాటు చేసిన కిరాణా దుకాణంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ అభిరుచి మేరకు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎనిగ మధుసూదన్ రెడ్డి, మొగుళ్ళ వెంకన్న, మాచిరెడ్డి వెంకట్ రెడ్డి, మారగాని మారయ్య, దరిపెల్లి శ్రీనివాస్, మొగుళ్ళ గోపాల్, బత్తుల ఉపేందర్, బొడ్డుపల్లి ముత్తయ్య, లింగారెడ్డి పాల్గొన్నారు.

# అర్బన్ కాలనిలో రామాలయ నిర్మాణ శంకుస్థాపన

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 11వ వార్డు అర్బన్ కాలనీలో రామాలయం నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం పూజారి నాగరాజు శర్మ సమక్షంలో జరిగింది. రామాలయ నిర్మాణానికి పారిశ్రామికవేత్తలు వివిధ రాజకీయ నాయకులు వార్డు ప్రజలు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రామాలయం శంకుస్థాపన కార్యక్రమంలో మామిల్లగూడెం మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్దన్ రెడ్డి మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య 11వ వార్డు పెద్దలు కంకణాల నాగిరెడ్డి దండెంపల్లి సత్తయ్య, సరోజ, దండెంపల్లి వెంకన్న, మక్కపల్లి అంజయ్య, దొడ్డి నరసింహ దాసరి శంకర్, జిల్లా సంతోష,ఆలయ నిర్మాణ సభ్యులు ముడిగా సైదులు, శ్రీశైలం, మల్లేష్ శ్రావణ్ కుమార్, నిరంజన్, శబరి కృష్ణారెడ్డి, నరసింహ, దండెంపల్లి సుధాకర్, బెజవాడ భాస్కర్, జానయ్య సుజాత పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా భూపాలన్న మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఈ కొత్త సంవత్సరం మొత్తం ప్రతి రోజు ఒక పండుగగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, ఎంపీపీ కరీంపాషా, వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పల్రెడ్డి రవీందర్ రెడ్డి, ఐతగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రీ, రంజిత్, నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి సందినేని జనార్దన్ రెడ్డి, జాఫర్, కందుల లక్ష్మయ్య, వంటల అవినాష్, నాగేందర్ సహా జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసులతో సంబంధం లేకుండా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

## హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల సంఘం...



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః పోలీస్ ఎఫ్ఐఆర్‌లతో సంబంధం లేకుండా తెలంగాణఉద్యమ కారులను గుర్తించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల సంఘం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం యడ్ల విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకు ప్రయోజనాలు కలిగే విధంగా ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలములో ఆరు గ్యారెంటీల హామీ పథకమును వర్తింపజేసి ఇల్లును నిర్మించి ఇస్తే ఉద్యమకారులకు తగిన గౌరవం దక్కుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమకారులపై పోలీస్ ఎఫ్ఐఆర్ లతో సంబంధం లేకుండా తెలంగాణ ఉద్యమకారులని గుర్తించాలని, ఉద్యమకారులు కోరిన విధంగా నియోజకవర్గ కేంద్రంలో, మండల కేంద్రాలలో స్థలం కేటాయించి, ఇల్లును నిర్మించాలని, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని సమావేశంలో తీర్మానించారు. 2009 నుండి 2014 వరకు ఐపిసి 144, 151,164,575 సెక్షన్ల బైండోవర్ కేసులు అలాగే ఆర్డీవో, తహసిల్దార్ బైండోవర్ కేసులను గుర్తించి ఉద్యమకారునలు ఆదుకోవాలన్నారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ఐక్యకార్యాచరణ కమిటీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా మేకల నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో దొడ్డ నరసింహారావు, కడియాల రామకృష్ణ, అజయ్ కుమార్, చంద్రారెడ్డి, కోలా నాగేశ్వరరావు, ఎండి లతీఫ్, కోటేశ్వరరావు, వీరయ్య, అనంత రాములు, నారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు కేకులను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్





కోదాడ, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ ప్రకాష్, కోదాడ, హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని సీఐలు రాము, ఎస్సైలంతా ఎమ్మెల్యే పద్మావతిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొన్నారు. లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు అండగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నకిరేకల్, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నిరు పేదలకు అండగా నిలుస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తుంది. నూతన సంవత్సరం రోజున సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్లురు గ్రామానికి చెందిన నీరుడు భాస్కర్ ఎడాది క్రితం ఆనారోగ్య కారణంతో మరణించారు. ఇటీవల భార్య కవిత కుడా మరణించింది. వారికి ముగ్గురు పిల్లలు కావ్య, శ్రీవాణి, కుమార్‌లు అనాదలయ్యారు. నానమ్మ, తాతయ్య కూడా లేకపోవడంతో అమ్మమ్మ దగ్గరే ఉంటున్నారు. వీరికి ఫౌండేషన్ తరుపున 100కేజీల బియ్యం, నిత్యవసరాలు, బ్లాంకెట్లు, స్వెటర్లు, అందించారు. ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్ మాట్లాడుతూ 206 మంది గ్రూప్ గా ఏర్పడి ప్రతి నెల రూ 200 జత చేసి పేద వారికి సేవచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి నరేష్, పులిరాజు, బాలు , మైసయ్య, నర్సింహ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సాగర్‌లో ముగిసిన రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ క్రీడా పోటీలు

## ట్రెడిషనల్, ఫాస్ట్ ఫైవ్‌లో నల్లగొండ విజేత

## ట్రెడిషనల్‌లో బాలురు, ఫాస్ట్ ఫైవ్‌లో బాలికలు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : గత మూడు రోజులుగా నాగార్జునసాగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలు సోమవారం ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 22 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ట్రెడిషనల్ రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలలో విభాగంలో ఫైనల్ లో నల్లగొండ జట్టు విజేతగా నిలువగా నారాయణపేట జట్టు రన్నర్‌గా నిలిచారు. ట్రెడిషనల్ బాలికల విభాగంలో మేడ్చల్ జట్టు మొదటి స్థానంలో నిలిచి విజేతగా నిలువగా రెండో స్థానం దక్కించుకున్న నల్లగొండ జట్టు రన్నర్‌గా నిలిచింది. సోమవారం నిర్వహించిన ఫాస్ట్ ఫైవ్ ఫైనల్ పోటీలలో బాలుర విభాగంలో మహబూబ్నగర్ నారాయణపేట పోటీ పడగా నారాయణపేట జట్టు విజేతగా నిలువగా మహబూబ్నగర్ రెండవ స్థానాన్ని దక్కించుకొని రన్నర్ గా నిలిచింది. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రిమాదిత్య రెడ్డి, ఉపాధ్యక్షులు సారత్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, నె ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజాఖాన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా నిర్మల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రంగని గుడిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి







కోదాడ, మేజర్ న్యూస్ : రంగని గుడిలో పూజల్లో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి వివరించారు. ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, అర్చకులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని గూడూరు గ్రామ స్థానిక సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గడ్డం బాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్ని బాల్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి, శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాల్ రెడ్డి,ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,నాయకులు మెట్టు మోహన్ రెడ్డి, బండారు ఆంగమయ్య గౌడ్, టంటం జహంగీర్, గండు బస్వయ్య యాదవ్, రాజేందర్ నాయక్, సతీష్ నాయక్,యుజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,మంచాల కుమార్, సత్తిరెడ్డి, ఆముదాల పాండు, కృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మేకల సతీష్ మృతదేహానికి నివాళులర్పించిన బీర్ల అనిత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తూముకుంట మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల సతీష్ మృతదేహానికి నివాళులర్పించిన బీర్ల అనిత. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం తూముకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మేకల సతీష్ లిఫ్ట్ ప్రమాదంలో మృతిచెందగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అతడి మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బేరియన్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బిరియన్ బాప్టిస్ట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద క్రిస్టియన్ కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ బచ్చులకూరి ప్రకాష్ బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కొణతం చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సుఖ శాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకుల కొణతం రాంరెడ్డి, పాండునాయక్, సురేష్ రెడ్డి, బచ్చులకూరి సైబాలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామికి నెయ్యి అభిషేకం, మహా పడిపూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్‌లో ఉత్సవమూర్తి అయ్యప్ప స్వామికీ అఖండ నెయ్యి అభిషేకం, మహా పడిపూజ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు మాజీ చైర్మన్ అయిత రాములు, ఎల్లా దిలీప్ రెడ్డి, దీపిక అప్పిగూడ, రాముడి జంగారెడ్డి, మాధవి హైదరాబాద్, కనకుల హనుమంత రెడ్డి, లహరి, గడ్డం బాల్‌రెడ్డి, కౌసల్య గూడూరు, నాళ్ల చందు, శైలజ ఎర్రంబెల్లి, స్థిరమైన వెంకటేశ్ యాదవ్, భాగ్యలక్ష్మి భువనగిరి, మాదంశెట్టి చంద్రశేఖర్, భాగ్య భువనగిరి కార్యక్రమం దాతలు, కార్యవర్గ సభ్యులు చీకటిమల్ల రాములు, ఉపేష్ చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్వియం చేసినారు.

## జై శ్రీరామ్ నినాదాలతో

# ఇంటింటికి రాములోరి అక్షింతలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవ సందర్భంగా దేశంలోని ఇంటింటికి రాములవారి అక్షింతలు చేరవేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం తుంగతుర్తి మండలానికి చెందిన శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయానికి అక్షింతలు చేరడం జరిగింది. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తమండలి ఆధ్వర్యంలో మేల వాయిద్యాలతో జైశ్రీరామ్ నినాదాలతో వీధుల గుండా తిరుగుతూ రాముల వారి అక్షింతలను మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళల ఇంటింటికి పంపిణీ చేసినారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గోల్డ్ వ్యాపారి ఆనంద్ తన కుటుంబముతో కలిసి40,000 విలువగల నూతన మైక్ సెట్‌ను ఆలయానికి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచార్యులు, పులి పంపుల సైదులు ముత్యాల వెంకన్న, ఓరుగంటి సత్యనారాయణ, గోపాల్ రావు, గాజుల సోమన్న, బండారు దయాకర్, వినయ్, ఈగ నాగన్న ఎలగందుల సంజీవ, ముత్యాల మల్లయ్య తల్లాడ కేదారి, గిరి, ఆనంద్, గోపారపు సత్యనారాయణ, రమేష్, పెద్ద బోయిన అజయ్ కుమార్, మల్లయ్య, తల్లాడ బిక్షం, సంతు, మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకద్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృాఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్‌ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్‌ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది. ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు.

# ఆటో యూనియన్ సభ్యునికి ఆర్థిక సాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు బత్తుల పరమేష్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న ఆటో యూనియన్ సభ్యులు పరమేష్ కుటుంబానికి 12,500 రూపాయలు ఆర్థిక సహాయంగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో యూనియన్‌లో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకుంటామని అందరం ఒకే కుటుంబంలా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పులుసు సైదులు, ఉపాధ్యక్షులు బత్తుల గాంధీ, కార్యదర్శి తునికి వినయ్, కోశాధికారి పులుసు అశోక్, ఆటో యూనియన్ సభ్యులు పులుసు రవి, పంతం వెంకన్న, పంతం సురేష్, ఏర్పుకొండ సురేష్, కూసు నాగరాజు, కూసు సందీప్, గునిగంటి లింగన్న, గునిగంటి సతీష్, బత్తుల శ్రీకాంత్, తొట్ల రమేష్, పులుసు మధు పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణ నూతన కమీషనర్‌ను కలిసిన శివకుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కందుకూరి వెంకటేశ్వర్లుని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ చింతపల్లి నవీన్, అల్లంపలి కొండన్న, సోమేష్ పాల్గొన్నారు.

# అయోధ్య రాముని అక్షింతల వితరణ

మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి వితరణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. పూజిత అక్షింతలు, శ్రీరాముల వారి గుడి తో కూడిన చిత్రపటము, నివేదన పత్రము, ప్రతి కుటుంబానికి అందించడం జరుగుదుందని ప్రతి ఇంటి నుండి మంచి స్పందన లభిస్తుందని మండల సంయోజక్ కాంబోజు మహేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ సంయోజక్ జక్క మోహన్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఎడ్ల రాము, రాంపాక శంకర్, దొందుల శ్రీనివాస్, పోల్కం శివ, జినుకల దశరథ, గొడుగు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి జన్మదిన వేడుకలు



గుండాల, మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ గుండాల ఆలేరు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు గుండాల మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్ లో ఆలేరు ఎమ్మెల్యే పభుత్వ విప్ బీర్ల ఐలయ్య హారజరై జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టి పెరిగిన ప్రాంత అభివృద్ధి కోసం ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో అంచలంచలుగా యాదగిరి ఎదిగి జిల్లాస్థాయి నాయకునిగా స్థిరపడడం, మొన్న జరిగిన నియోజకవర్గ ఎన్నికలలో ముఖ్య భూమిక పోషించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన తమ్ముడు యాదగిరి ప్రతి సంవత్సరం ఇదే విధంగా పుట్టిన రోజులు జరుపుకోవాలని అన్నారు. ప్రజల మన్ననలు పొందుతూ ప్రజాసేవలో నిమగ్నమై ప్రజాసేవ చేస్తున్న వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి మాట్లాడుతూ యదగిరి బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా ప్రతి నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవ చేయడం అభినందనీయమన్నారు. యాదగిరి గౌడ్‌ను గజమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ మండలాల నుండి వచ్చిన మండల పార్టీ నాయకులు సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం అనంతరం సర్పంచ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు రాజరత్నం, మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి, మాజీ జెడ్పిటిసి విశాలాక్షి, పెద్ద పాడిశాల ఎంపీటీసీ, కుర్నే నరేష్, చిందం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో శ్రీరామ పూజిత అక్షింతల ఊరేగింపు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం నేరడ గ్రామంలో అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలు ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ శ్రీరంగం పాండురంగచార్యులు అర్చకతత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు మంగళ హారతులతో విచ్చేసి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవాలయ నిర్వాహకులు, భక్త బృందం సభ్యులు భగవన్నామ సంకీర్తనలతో శ్రీరామ జయరామ జయ జయ రామ మహా మంత్ర పట్టణముతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్ రెడ్డి, ఎంపిటిసి మర్ల అలివేలు రామిరెడ్డి దేవాలయ సిబ్బంది భక్తజనబృందం తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా పైలాన్ శివాలయంలో ప్రత్యేక పూజలు

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ శివాలయం నుందు నూతన సంవత్సరం సందర్భంగా తెల్లవారుజాముల నుండి భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుదాకర్ శాస్త్రి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ పదో వార్డు కౌన్సిలర్ మోహన్‌రావు, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటానని ఆయన అన్నారు. ప్రతి నూతన సంవత్సరంలో శివాలయంలో అభిషేకం నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణ రంగారెడి పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, పరమేష్, శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సేవలో రేవంత్ రెడ్డి సోదరులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల రవీందర్ రెడ్డి, ఎనుముల రాజా వర్ధన్ రెడ్డి, అలాగే చంపాపేట్ కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి టెంపుల్ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, వీరు సోమవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వీరి వెంట కోనాపురం రాజు ఉన్నారు.

# ఘనంగా ఎండి జమీరుద్దీన్ జన్మదిన వేడుకలు



రామన్నపేట, మేజర్ న్యూస్ : రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ జన్మదిన వేడుకలు, నకిరేకల్‌లోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి, ఎండి జమీరు ద్దీన్ కుతినిపించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎండి జమీరుద్దీన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ చేసి, ఎండి జమీరు ద్దీన్ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గంగుల వేంకట్ రాజిరెడ్డి, జింకల ప్రభాకర్,గోదాసు పృథ్వీరాజ్, గుత్తా నర్సిరెడ్డి,ఎండి రెహన్, వనం చంద్రశేఖర్, రామిని రమేష్, ఎండి నాసర్, గోదాసు భాస్కర్, సాల్వేర్ లింగం, పల్లెపు రవి కొత్తపల్లి అబ్రహం కుమార్, మోటి రమేష్, గొలుసుల ప్రసాద్, బట్టే సంతోష్ కుమార్, గోదాసు శీను, గురుకుశివ, ఎండి జానీ,మెటే క్రాంతి, ఎండి అజార్, ఎండి రిజ్వాన్, గోవర్ధన్, లవణం సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని ప్రేమ మందిరం చర్చిలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెడ్పిటీసీ మామిడి అనితఅంజయ్య హాజరై కేక్ కట్ చేసి చర్చి యొక్క నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాస్టర్ల సంఘం మండల అధ్యక్షులు పేరాల రాజారత్నంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సరంలో మండల ప్రజలందరూ సుఖఃసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జానిమియా, కొన్న జానయ్య, భీంపంగి చంటి, బుగ్గే కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ అర్బన్ :** సోమవారం నల్లగొండ నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన



చందనా దీప్తి ని, జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువా తో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగిని క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగిని సేవల గురించి, ప్రతీ సంవత్సరం హెడ్ క్వార్టర్ ముందు చలివేంద్రం, ట్రాఫిక్ బారికేడ్స్, షీ టీం పోస్టర్స్ గురించి పోలీస్ సేవలు, ప్రజా కార్యక్రమంల ల గురించి వివరించారు.

**నకిరేకల్ :** నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాసు లు ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయం లో కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మేడిశెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు**

నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బట్టు ఐలేష్ యాదవ్, కోనేటి యాదగిరిలు ఎమ్మెల్యే వేముల వీరేశంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు సైదులు, బొడ్డు శీను, గంగాపురం వెంకటేష్, శీను తదితరులు పాల్గొన్నారు.





**కోదాడ :** నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు పాస్టర్ వి.ఏసయ్య







ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. పాస్టర్ ఏసయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనల గురించి భక్తులకు వివరించారు. ఏసు క్రీస్తు ఆశీస్సులతో నూతన సంవత్స రంలో ఆధ్యాత్మికంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రిస్టి యన్ కో ఆప్షన్ సభ్యురాలు వి.జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, జగ్గు నాయక్, జాన్, విజయానంద్, శ్యామ్, మోజెస్, సెల్వరాజ్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** నూతన సంవత్సరం సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్



బాలునాయక్‌కి చింతపల్లి మండల్ ఎస్టీ సెల్ ఇస్లావత్ ఫుల్‌సింగ్‌నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

**చింతపల్లి :** నూతన సంవత్సర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవర



కొండ నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంజీవ రెడ్డి, గుండ్లపల్లి నర్సింహారెడ్డి, జూలూరు ధనలక్ష్మి, వెంకటయ్య గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

**రామన్నపేట :** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు రామన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం, నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ మండల నాయకులు గంగుల వేంకట్ రాజీరెడ్డి,జినుకల ప్రభకర్, పృథ్వీరాజ్, గుత్తా నర్సింహ్మారెడ్డి, ఎండి రెహన్, పూస బాలమణి నర్సింహ్మా, మాదూరి జ్యోతి రామచంద్రరావు, మందడి రవీందర్ రెడ్డి, వనం చంద్రశేఖర్, ఎండి జమీరు ద్దీన్, రామిని రమేష్, సాల్వేరు లింగం, మెటే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**నకిరేకల్ :** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల



వీరేశం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడులల్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో నూతన ప్రభుత్వంలో ప్రజలందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం స్థానిక సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌ను సోమవారం



బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, కొండ సోమల్లు, పొడిచెడు సర్పంచ్ పేలపూడి మధు, డాక్టర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** ఎమ్మెల్యే పద్మావతిని బేతవోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బజ్జూరి వెంకటరెడ్డి, వట్టికూటి నాగయ్య, రెమిడాల ఆనందరావు, నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ :** మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు నివాసానికి ఎమ్మెల్యే పద్మావతి చేరుకొని



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీసీఆర్ కుటుంబ సభ్యులు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే పద్మావతి ఆకాంక్షించారు.

**దేవరకొండ :** దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు ముఖ్య నాయకులున్నారు.



# యాచారంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- యువతి యువకులు మేల్కొని... స్వీటు.కేకులతో సంబురాలు
- ప్రతి ఇంటి ముందు.. ముగ్గులతో 2024కి స్వాగతం
- ప్రజలందరికీ కొత్త ఆశలు... కొత్త ఆకాంక్షలు నెరవేరాలి



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 01): యాచారం మండల పరిధిలో పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. 2023 వ సంవత్సరం డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటలకు యువతి యువకులు మేల్కొని 2024 వ సంవత్సరంలోకి అడుగు పెట్టాలని స్వీట్స్ కేకులతో సంబురాలు నిర్వహించారు. సోమవారం అనంతరం ప్రతి ఇంటి ముందు మహిళలు. అమ్మాయిలు ఉదయం 6 గంటల నుండి ముగ్గులతో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం మీకు వెచ్చదనం. ప్రేమ మరియు కాంతిని అందించి నీ మార్గాన్ని సానుకూల గమ్యానికి మార్గం నేర్పించే కొత్త ఆశలు. కొత్త ఆకాంక్షలు. కొత్త విజయాలు సాధించాలని.. ప్రతి ఒక్కరికి కొత్త ఆశ ఉంటుంది .ఏదో చేయాలని తప్పను అందరి కలలు నెరవేరాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ప్రజలు. యువతి. యువకులు రకరకాలు వంటకాలతో నూతన సంవత్సరాన్ని ఒక పండుగలా



సంతోషంతో గడిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఈ సంవత్సరం యాచారం మండల ప్రజల్ని బాగుండాలని వివిధ యువజన సంఘాల నేతలు కోరారు. ఈ సంతోషంలో కొంతమంది యువకులు జీకే వెంకటేష్. మాదరగొని సుధాకర్. దొడ్డి అశోక్. పొగాకు రమేష్. నీర్లకంటి నరేష్. తొట్టా లక్ష్మణ్. పెండ్యాల శ్రీనివాస్ సూర్య దినపత్రిక విలేఖరి తో వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పాఠశాలలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 1) ః ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికులను నియమించేలా చొరవ చూపాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని తపస్ ప్రతినిధులు కోరారు. సోమవారం తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురధీర్, జిల్లా అధ్యక్షులు కాశీరావు, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా కోశాధికారి కృష్ణ తదితరులు ఏవీఎన్‌రెడ్డిని కలిసి పాఠశాలల్లో సమస్యలపై మాట్లాడారు. ఎఫ్‌ఆర్ఎస్ విధానం వల్ల విద్యార్థుల ఫోటోలు తీయడం ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారిందని, దీన్ని రద్దు చేయాలని కోరారు. ఈ విషయాలపై శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. చేవెళ్ల మండల శాఖ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మిప్రసాద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ బాప్టిస్ట్ చర్చిలో నూతన సంవత్సర శుభాకాంక్షలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 01) : నూతన సంవత్సరంలో ప్రజలు సంతోషంగా ఉండాలని సంఘ కమిటీ అధ్యక్షులు రామేశ్వరం నర్సింహ్మ అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెద్దపులి కిషన్, కోశాధికారి రామేశ్వరం దేవదాసు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు 15వ వార్డులో ప్రజాపాలన...

మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 01)ః తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని 15 వార్డులోని హనుమాన్ నగర్‌లోని కమ్యూనిటిహాల్ నందు ఏర్పాటుచేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ పాల్గుణకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్ర నగర్‌ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభిస్తారని ప్రతి ఒక్కరు తమ తమ ధరఖాస్తులను అప్లై చేసుకొవాలని ఆయన కొరారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ నర్సారెడ్డి, డాక్టర్స్ కాలనీలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్పొరేటర్ పద్మావతి పాపయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 01) : గండిపేట్ మండల రజక సంఘం తరపున ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రజకుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అంతారం నరేష్‌కుమార్, సిహెచ్ అశోక్, పరుపుగాళ్లు రాజు, వై.యాదయ్య, వెంకటేష్, నెలగిరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావుని కలిసి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపిన కొలను శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి సోమవారం మైనంపల్లి హనుమంతరావుని, కొలను హనుమంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ నూతన సంవత్సరం అన్ని డివిజన్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఆయురారోగ్యాలతో పాటు సకల విజయాలను కలగజేయాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన శుభ సందర్భంగా కొత్త లక్ష్యాలు, ఉన్నత ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూ ప్రగతి, సౌభాగ్యాలలో మనం సరికొత్త ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఆమనగల్లులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 1 : ఆమనగల్లు మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు 2023ను వీడ్కోలు పలుకుతూ 2024 ను స్వాగతిస్తూ అర్ధరాత్రి ఆమంగల్ పట్టణంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ప్రజలతో కలిసి ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం నాయక్ కేక్ కట్ చేసి ప్రజలకు తినిపించారు అదేవిధంగా పలు గ్రామాల్లో యువతీ యువకులు కొత్త సంవత్సర సంబరాల్లో మునిగిపోయారు. ఎక్కడ చూసినా నూతన సంవత్సర వేడుకల కళా ఉట్టి పడింది. అదేవిధంగా అమనగల్లు పట్టణంలో పలు నివాస గృాహాల ముందు మహిళలు వివిధ రంగులతో రంగవల్లి ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే నారాయణరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 1 : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు అధి కారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సర వేడుకలను పురస్క రించుకొని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృాహంలో కేఎన్ఆర్ యువసేన జిల్లా నాయకులు మెకానిక్ బాబా, విజయరాథోడ్, తాసిల్దార్లు లలిత, ముంతాజ్ ఎమ్మెల్యేకు పూల బొకే అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాధవినగర్‌లో నిర్మాణంలో ఉన్న కోదండ రామాలయం టెంపుల్‌కు చేరుకున్న అయోధ్య అక్షింతలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 30) : అయోధ్య శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా అయోధ్యనుంచి వచ్చిన పూజిత పవిత్ర శ్రీరామ అక్షింతల కళాశాల ఊరేగింపు సోమవారం మాధవినగర్ కాలనీ హైదర్‌షాకోట్‌లలో అంగరంగ వైభవంగా సాగింది. అడుగడుగునా స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు స్వాగతం పలికి ఊరేగింపులో పాల్గొన్నారు. మాధవినగర్ అసోసియేషన్ అధ్యక్షులు వీ.రాముడు యాదవ్, అసోసియేషన్ కమిటీ సభ్యులు, పెద్దలు, హైదర్‌షాకోట్ లక్ష్మీనర్సింహ్మ స్వామి దేవాలయానికి వెళ్లి అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్షింతల కళశాలను డాక్టర్ ప్రొఫెసర్ జీ.సురేష్‌బాబు తలపై ఎత్తుకొని భారీ ర్యాలీగా మాధవినగర్ కాలనీలో చేరుకొని అక్కడి నుంచి నిర్మాణంలో ఉన్న మాధవినగర్ కోదండ రామాలయం గుడి కి చేరుకుంది. ఈ సందర్భంగా మాధవినగర్ కాలనీ అధ్యక్షుడు వీ.రాముడు యాదవ్‌మాట్లాడుతూ.. మాధవినగర్ కాలనీ, బృందావన్ కాలనీ ప్రజలందరికీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలనే సంకల్పంతో ప్రతి ఇంటికి సీతారాముల అక్షింతలు పంపిణీ చేయాలని ఈ నెల 1 నుంచి 15 వ తేదీ వరకు కార్యక్రమం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్‌ఐసీ, బీఎస్‌ఎన్‌ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంవుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ''కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ''ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు వుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంవుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల వుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖవు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైవు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

*''జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్చల జలధితరంగ!"...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ''ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ''ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

''హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ''భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ''ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృాఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృాఎతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాఎషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృాఎభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము వుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృాఎభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృాఎతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృాఎతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలువుతుంది. ఇది అమిత్‌షా బృాఎందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లది భారతీయ సాంస్కృాఎతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృాఎత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృాఎతమైనదీ ఈ దేశం. ''భిన్నత్వంలో ఏకత్వమ"నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృాఎతి, ఒకే ఎన్నిక అనే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంలోంచి వుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ ''మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు ''చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె ''మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు. ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం ''మనకు ప్లాస్టిక్ సర్జరీ వురాణకాలంలోనే ఉంది.

సూర్య




# బాంబేలో ఐఐటి చదువుతున్న నిరుపేద విద్యార్థికి చేయూతనివ్వండి



నూతనకల్, మేజర్‌న్యూస్ : రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద, రోజువారి కూలీ కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి ఉన్నతంగా ఎదగాలి బాగా చదవాలని కలలుకని చదివే లక్ష్యంగా ఎంచుకొని తన్ను తాను కన్న కలలను నిజం చేసిన గొప్ప సాహసవంతుడు మండల పరిధిలోని పెదనెమల గ్రామానికి చెందిన చిప్పలపల్లి అవినాష్. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసి ఆ తరువాత ఇంటర్మీడియట్ ఒక సాధారణ ప్రైవేట్ కాలేజీలో పూర్తిచేసిన విద్యార్థి అవినాష్ ఎలాంటి కోచింగ్ లేకుండా ఐఐటి బాంబేలు సీటు సంపాదించాడు. అతనికి బయటి ప్రపంచం తెలియదు ఆర్థికంగా ఆదుకునే వాళ్ళు లేరు అయినా తన పోరాటపడిన ఆగలేదు అమ్మానాన్నలతో పాటుగా కూలికి వెళ్లి పోగేసిన కొద్దిపాటి మొత్తంతో ఎలాగోలా బాంబే ఐఐటి కాలేజీలో జాయిన్ అయ్యాడు కానీ ప్రభుత్వం నుండి పూర్తిగా సహాయము అందక చాలా ఇబ్బందులు పడ్డాడు. తన కష్టానికి తోడుగా మేమున్నామంటూ స్కూల్ నుండి కొంత మంది ప్రోత్సాహం, మాజీ ప్రధానోపాధ్యాయులు కొంతమంది మానవతావాదుల ద్వారా ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సేమ్ ఫీజు కట్టగలిగాడు, కానీ సెకండ్ సేమ్ ఫీజు కట్టలేక మళ్ళీ పెయింటింగ్ పనికి పోతున్నాడు. ఒకవైపు పేదరికం వెంటాడుతున్న మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండడానికి ప్రయత్నిస్తున్నాడు. సమాజానికి మానవాళికి చాలా ఉపయోగపడతాడని బలంగా నమ్ముతూ ఈ ప్రతిభావంతుడికి అండగా ఉండడానికి మానవత్వంతో ఆర్థిక సహాయం చేయడానికి వివిధ ఎన్జీవో సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు,మేధావులు దయా హృదయులు ఆర్థికంగా సహాయం చేయాలని అతనికి చేయూతనివ్వాలని పలువురు కోరుతున్నారు.ఈ ఐఐటి విద్యార్థికి సహాయం చేయదలచిన వారు అవినాష్ పేరిట గల ఫోన్ పే నెంబర్ 9392062940 ఈ నెంబర్ కు అమౌంట్ ను పంపించగలరని పూర్వ విద్యార్థులు కోరుతున్నారు.

# స్పీకర్‌కు అభినందనలు తెలిపిన మాల పొలిటికల్ జేఏసీ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్(అంసా), మాల యువసేన నాయకులు తెలంగాణ అసెబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మా పొలిటికల్ జేఏసీ చైర్మన్, అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి మాట్లాడుతూ రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిబ్బరంగా నిలబడి ఎన్నికల సమరంలో జయకేతనం ఎగురవేసిన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. పేదరికంలో పట్టి, పెరిగి, అంటరాని గుడిసెల నుండి అసెంబ్లీ స్పీకర్ స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఆయన నిర్మలమైన మనస్తత్వాన్ని, నిజాయితీ వ్యక్తిత్వాన్ని, నిబద్ధతలను గుర్తించి కాంగ్రెస్‌పార్టీ అయన్ను అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకోవడం హర్షనీయమని అన్నారు. స్పీకర్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు మంచాల లింగస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంసా రాష్ట్ర నాయకులు మధ్నూరే రాహుల్, మాల యువసేన రాష్ట్ర కో ఆర్డినేటర్లు ఆదర్శ్ మౌర్య, సాయి రాజ్, కె. గంగాధర్, కమల్, జర్నలిస్ట్ గొట్టిముక్కల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

### పేద ప్రజల ఆశా జ్యోతి "గాంధీజీ ఫౌండేషన్"

### నిరుపేదలను ఆదుకోవడమే ఫౌండేషన్ ఆశయం

### ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్..



చండూర్, మేజర్‌న్యూస్‌: స్థానిక విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సరమును పురస్కరించుకొని జనవరి 01 తేదీన గాంధీజీ ఫౌండేషన్ ను స్థాపించి మొదటి కార్యక్రమంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో కుమారులు, కూతుళ్లు లేకుండా, పనికి వెళ్లడానికి ఆరోగ్యం సహకరించని 20 మంది నిరుపేదలను ఎన్నుకొని వారికి ఒక్కొక్కరికి 10000 రూపాయల నిత్యావసర సరుకుల చొప్పున, ప్రతినెల 01వ తేదీన, మొత్తం 24 నెలలు ఇస్తామని తెలిపి, మొదటి నెల సరుకులను ఈ రోజు అందించారు. ఈ సందర్భఃగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేర ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో, మా కుటుంబ సభ్యులమంతా కలిసి తీసుకున్న నిర్ణయమని, భవిష్యత్తులో గాంధీజీ, ఫౌండేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు పేద ప్రజలకు చేరుతాయని, గాంధీజీ ఫౌండేషన్ పేద ప్రజలకు ఆశాజ్యోతిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కారింగు కళా రామ్మూర్తి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, శిరంశెట్టి శ్రీధర్ బాబు, సంకోజు బ్రహ్మం, రావిరాల గణేష్, రావిరాల రమేష్, భీమనపల్లి శేఖర్, భూతరాజు వేణు, గండూరి జనార్ధన్, ఇరిగి వెంకన్న, ఇరిగి చరణ్, మందడి శంకర్ రెడ్డి, నల్ల సత్యం, చిట్టిపోలు మహేష్, సాదక్, శివ, బోడ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు కమ్మగూడెంలో ఘనంగా

# ప్రారంభమైన యేసు నామకరణ దేవాలయ ఉత్సవాలు

**- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు - చూపరులను అక్కట్టుకున్న చిన్నారుల నృత్యాలు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోనీ కమ్మగూడెంలో ప్రతి యేటా నిర్వహించే యేసు నామకరణ దేవాలయ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని కమ్మగూడెంలో యేసు నామకరణ దేవాలయంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా సమర్పించే కొవ్వొత్తుల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాండ్ వాయిద్యాలతో భక్తులందరూ ప్రార్థనా మంది రానికి చేరుకున్నారు. దేవాలయంలో ప్రతి ఒక్కరు కొవ్వొత్తులు వెలిగించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యేసు నామకరణ కళావేదిక నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మత గురువులు, సంఘ పెద్దలు, గ్రామ క్రైస్తవులు పాల్గొన్నారు.

# కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌గా అవకాశమివ్వాలి

## డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌గా తనకు అవకాశమివ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలకు పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. తనకు చైర్మన్‌గా అవకాశమిస్తే రైతుల సమస్యల పరిష్కారానికి, పీఏసీఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించాలని విన్నవిం చారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజకీయంగా సమీకరణాలు మారిపోయాయి. నియోజకవర్గంలోని కోదాడ ఎంపీపీ, కోదాడ మున్సిపాలిటీ, కోదాడ సొసైటీ చైర్మన్లపై పలువురు ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లంతా కలిసి జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసాలపై వినతి పత్రాలు అందజేశారు. కోదాడ సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ 10 మంది డైరెక్టర్లంతా కలిసి డీసీఓకు వినతి పత్రం అందజేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేసినట్లు వివరించారు. ఎలాంటి పదవులు లేకున్నా చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కోసం సేవ చేసినట్లు వివరించారు. ఈసారి తనకు కోదాడ సొసైటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# యాదాద్రీశుని సేవలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : కుటుంబ సమేతంగా సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు మొదటగా ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి, ప్రధానల యంలోని స్వయంభు మూర్తుల దర్శనం అనంతరం, ప్రత్యేక ఆశీర్వచనములు చేసిన ఆలయ అర్చకులు. ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ,నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారినీ మిత్రులు కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని యాదాద్రి భువనగిరిజిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.సంక్షేమ అభివృద్ధి సమపాలలో ఉండాలని కాంగ్రెస్ ఈ నూతన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ ఫలాలు అందరికి అందాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.